**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.08.04-2017.**

# ఫ్యాన్‌ల గోడౌన్‌లో దొంగతనం కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

***వారి వద్ద నుండి సుమారు రూ. 3 లక్షల విలువగల, 50 బాక్స్‌లు ( 1బాక్స్‌లో 4 ఫ్యాన్‌లు) స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో గత నెల ఫిబ్రవరి నెలలో మంటాడ గ్రామంలో ఒక ఫ్యాన్‌ల గోడౌన్‌లో జరిగిన దొంగతనం కేసులో విచారణ చేపట్టిన సి.సి.యస్ పోలీసులు అనుమానితులపై నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో వారికి రాబడిన పక్కా సమాచారం మేరకు ది.08.04.2017న మంటాడ వెంకటేశ్వర స్వామి టెంపుల్ సమీపంలో ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని విచారించి వారి వద్ద నుండి సుమారు 3 లక్షల రూపాయల విలువైన 50 ఫ్యాన్ బాక్స్‌ల ( 1 బాక్స్‌లో 4ఫ్యాన్‌లు)ను స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేయడం జరిగింది.

వివరాల్లోకి వెళ్ళితే.... నిందితులు పమిడిముక్కల మండలానికి చెందిన మంటాడ గ్రామానికి చెందిన ప్రజాపతి బబ్లుకుమార్ (30సం॥) మరియు తాడంకి బి.సి.కాలనీకి చెందిన సరగడ దుర్గారావు (23సం॥) వీరు ఇద్దరు గత కొంతకాలంగా మంటాడ గ్రామంలోని ఫ్యాన్ల గోడౌన్‌లో వాచ్‌మెన్‌గా మరియు ఆటోడ్రైవరుగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో వారు స్నేహితులుగా మారారు, వారికి వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవారు. కాని వారి జల్సాలకు వచ్చిన డబ్బులు సరిపోక ఏవిధంగానైనా డబ్బులు సంపాధించాలన్న ఉద్ధేశంతో గోడౌన్‌లోని ఫ్యాన్ బాక్సులను దొంగిలించి వాటిని అమ్ముకుని వచ్చిన డబ్బులతో జల్సాలు చేద్దాం అనుకున్నారు. అనుకున్నదే తడవుగా గత ఫిబ్రవరి నెలలో రాత్రి సమయంలో గోడౌన్ తాళాలను పగలుగొట్టి లోనికి వెళ్ళి బాక్సులను దుర్గారావు ఆటోలో వేసుకుని పారిపోయినారు. తరువాత ఏమి తెలియని వారిలాగా వారి డ్యూటీలను వారు చేసుకొనుచున్నారు.

ఈ క్రమంలో వారు ఈ రోజు అనగా ది.08.04.2017న వేరోక పల్లెటూరుకు వెళ్ళి వాటిని అమ్ముకుందామని వెళ్ళు సమయంలో వారిని మంటాడ వెంకటేశ్వర స్వామి టెంపుల్ సమీపంలో ఆటోలో వెళుతున్న ఈ ఇద్దరు నిందితులను సి.సి.యస్ పోలీసులు అదుపులోనికి తీసుకుని విచారించి వారి వద్ద నుండి సుమారు 3 లక్షల రూపాయల విలువైన 50 ఫ్యాన్ బాక్స్‌ల( 1 బాక్స్‌లో 4ఫ్యాన్‌లు)ను స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేయడం జరిగింది.

---xx---